తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
04 అక్టోబర్ 2026
సంపుటి 03
సంచిక 355
పేజీలు 10
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## ఆసియా క్రీడల్లో భారత్ జోరు

- 21 స్వర్ణాలు సహా 85 పతకాలు
- 4వ స్థానంలో నిలిచిన భారత్
- చివరిరోజూ భారత్ పథకాల పంట
- హాకీలోనూ 'డబుల్ గోల్డ్' కైవశం
- పురుషుల స్వర్ణం కూడా కైవసం
- ఫైనల్‌లో మలేషియాపై విజయం
- ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 03 రెండు రోజుల క్రితం పతకాల పట్టికలో భారత్ టాప్-10లో కూడా లేదు. తర్వాత పుంజుకొని టాప్-5లోకి దూసుకొచ్చింది. ఆరంభంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. వరుసగా స్వర్ణాలు

మిగతా 2వ పేజిలో..

## గోదావరి నీళ్లు కళ్లెదుటే ఉన్నా.. పంటలకు ఎందుకు ఇవ్వరు?



- ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం తెచ్చిన కరవు: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంట్.. ఇప్పుడు ఆరుగంటలు కూడా రావడం లేదని రైతుల ఆవేదన

నర్సాపూర్, అక్టోబర్ 3 (తరంగాలు):
ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లెదుటే గోదావరి నీళ్లు ఉన్నా పంటలకు అందించకుండా రైతుల కళ్లలో కన్నీళ్లు చూస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదని,

మిగతా 2వ పేజిలో..



## 30 ఏళ్ల కష్టానికి గుర్తింపు దక్కేనా?

- నామినేటెడ్ పోస్టులపై మహబూబాబాద్ కాంగ్రెస్‌లో ఉత్కంఠ..
- నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవులపై కాంగ్రెస్‌లో కసరత్తు..
- మహబూబాబాద్‌కు రెండు పదవులపై ఆశలు.. తెరపై ముగ్గురి పేర్లు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 3 (తరంగాలు):
తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు ముమ్మరం చేసిన నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పార్టీ శ్రేణుల్లో ఆశలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, సంస్థలకు చైర్మన్లు, డైరెక్టర్ల నియామక ప్రక్రియపై పార్టీ నాయకత్వం దృష్టి సారించినట్లు ఇటీవల నివేదికలు వెలువడ్డాయి.

పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్న ప్రకారం సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్న సీనియర్ నాయకులు, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధికి రెండు స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కే

మిగతా 2వ పేజిలో..



## దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

- కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు..

2వ పేజిలో..



## ముున్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

- అంతా బాగుందనుకుంటే ప్రమాదమే
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి
- ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు తప్పవు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

2వ పేజిలో..

## ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

- ఆస్పత్రులలో సిబ్బంది కొరత లేకుండా చూడాలి
- సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలి
- అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి
- ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్?రెడ్డి
- సౌకర్యల కల్పనపై అధికారులకు సీఎం దిశానిర్దేశం



హైదరాబాద్, అక్టోబర్ 03: రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శనివారం సీఎంవో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం,పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను మొదలు పెట్టాలని, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికారాలను కొనుగోలు చేసి, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్

మిగతా 2వ పేజిలో..

## పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్: రేవంత్ రెడ్డి

2వ పేజిలో..

# అక్రమ స్కానింగ్ కేంద్రాలపై ఉక్కుపాదం!

- లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు.. పోర్టబుల్ స్కానింగ్ మిషన్లు సీజ్
- నెక్కొండ, కాశీబుగ్గలో ఆకస్మిక తనిఖీలు.. పలువురిపై కేసులు నమోదు





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 3 (తరంగాలు):
అనుమతులు లేకుండా స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తూ గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణకు పాల్పడుతున్న వారిపై వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ, కాశీబుగ్గ ప్రాంతాల్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అక్రమంగా నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలను గుర్తించి పోర్టబుల్ స్కానింగ్ మిషన్లను సీజ్ చేశారు. సంబంధిత వ్యక్తులపై పీసీపీఎన్డిటీ చట్టం-1994 కింద కేసులు నమోదు చేశారు.

### నెక్కొండలో అక్రమ స్కానింగ్ కేంద్రం గుర్తింపు

నెక్కొండలోని ఉపేందర్ ఆసుపత్రిలో అనుమతులు లేకుండా స్కానింగ్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాజిదా, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో అవసరమైన రిజిస్ట్రేషన్ లేకుండా, సంబంధిత అర్హతలు లేని డాక్టర్ పార్థు ( బి ఎ ఎం ఎస్ , ఎండీ - ఆయుష్ ) స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు స్కానింగ్ మిషన్‌ను సీజ్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.స్కానింగ్ మిషన్‌ను అద్దెకు ఇస్తున్నట్లు గుర్తించిన గణేష్, లింగ నిర్ధారణ కోసం కేసులను తీసుకువస్తున్నట్లు గుర్తించిన పద్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి స్కానింగ్ మిషన్, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

### కాశీబుగ్గలోనూ పోర్టబుల్ స్కానింగ్ మిషన్ సీజ్

కాశీబుగ్గలోని వివేకానంద కాలనీలో అనుమతులు లేకుండా గర్భిణులకు స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రోగ్రాం అధికారి సయ్యద్ ఇక్తిదార్ అహ్మద్, వైద్య సిబ్బంది, ఇంతేజార్‌గంజ్ పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు.తనిఖీలో రిజిస్ట్రేషన్ లేని పోర్టబుల్ స్కానింగ్ మిషన్‌ను గుర్తించారు. చిత్ర మాధవి అనే స్టాఫ్ నర్స్ సంబంధిత అర్హతలు

మిగతా 2వ పేజిలో..

# గోదావరి నీళ్లు కళ్లెదుటే ఉన్నా.. పంటలకు ఎందుకు ఇవ్వరు?

కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం వల్ల వచ్చిన కరవు అని ఆరోపించారు.

శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామ శివారులో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.హరీశ్‌రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాసి ఊరూరా ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజులు దాటుతున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ అందించామని, ప్రస్తుతం వ్యవసాయానికి ఆరుగంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సరఫరాను, రైతుబంధు పథకాన్ని నిలిపివేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేస్తూ.. ఆ పార్టీ పాలన కరోనా కంటే ప్రమాదకరంగా మారిందని వ్యాఖ్యానించారు.కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి మోటార్లను నడిపిస్తే నర్సాపూర్, మంజీరా ప్రాంతాలకు పుష్కలంగా గోదావరి నీటిని అందించవచ్చని హరీశ్‌రావు అన్నారు. నీటి వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ పంటలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## నిరుద్యోగుల కోసం ప్రత్యేక యాప్ ప్రారంభం

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందించిన ప్రత్యేక యాప్‌ను హరీశ్‌రావు ప్రారంభించారు. యువతకు ఉద్యోగ సమాచారం, అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ యాప్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి, చంద్రగౌడ్, దుర్గాప్పగారి అశోక్‌గౌడ్, మన్సూర్ మధుకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, భోగ చంద్రశేఖర్, రాజేందర్‌నాయక్, జగపతి, పంబళ్ల బిక్షపతి, బాల్‌రెడ్డి, బుల్లెట్ రాజు, రింగుల ప్రసాద్, పరమేశ్వరరాజు, జిల్ల శ్రీనివాస్, వెంకటేశం, బాబ్యానాయక్, ఉమ్లానాయక్, రాములునాయక్, గెమ్యానాయక్, సామ్యానాయక్, మచ్చూరి సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, యాదగౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముున్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 03 ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోవిడ్ తర్వాత ప్రపంచం ఎన్నో ఆర్థిక, ఇతర సంక్షోభాలను ఎదుర్కొందని మల్హోత్రా తెలిపారు. అయినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడిందన్నారు. భారత్‌లోనూ చాలాకాలంగా ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని చెప్పారు. అయితే ఇదే స్థిరత్వం మరో సమస్యకు దారి తీయొచ్చని ఆయన హెచ్చరించారు. చాలాకాలం ఎలాంటి పెద్ద సంక్షోభం రాకపోతే గతంలో ఎదురైన సమస్యలను ప్రజలు, సంస్థలు మర్చిపోతారని అన్నారు. దీంతో ఎక్కువ రిస్క్ తీసుకోవడం, భారీగా అప్పులు చేయడం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో సమస్యలు ఒక్కసారిగా బయటపడే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. అయితే వాటిని పూర్తిగా పరిష్కరించడానికి మాత్రం చాలా సమయం పడుతుందని చెప్పారు. అందుకే పరిస్థితులు బాగున్న సమయంలోనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గతంలో నడిపించిన విధానాల్లో ఇప్పుడు మార్పులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక విభేదాలు పెరుగుతున్నాయని చెప్పారు. వాణిజ్య ఆంక్షలు, సరఫరా అంతరాయాలు కూడా తరచూ ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ మార్పులన్నీ ఒకదానితో ఒకటి కలిసి ప్రభావం చూపుతున్నాయని మల్హోత్రా అన్నారు. అందువల్ల కేంద్ర బ్యాంకులు కేవలం ద్రవ్యోల్బణం, ఆర్థిక స్థిరత్వంపైనే దృష్టి పెట్టకుండా ప్రపంచ పరిణామాలను కూడా గమనించాలని సూచించారు.

# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

హాస్టల్స్, ఆసుపత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయిలో ప్రతీ వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా సమావేశంలో అధికారులతో చర్చించారు. సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్: రేవంత్ రెడ్డి

హైదారాబాద్, అక్టోబర్ 03 డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# 30 ఏళ్ల కష్టానికి గుర్తింపు దక్కేనా?

అవకాశం ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

## రేసులో ముగ్గురు నేతలు

### జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి:

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా కొనసాగుతున్న భరత్ చంద్రారెడ్డి గతంలో సుమారు పదేళ్లపాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిగా ఆయన పేరు నామినేటెడ్ పదవుల రేసులో వినిపిస్తోంది. కాంగ్రెస్ అధికారిక రికార్డుల్లోనూ జె. భరత్ చంద్రారెడ్డి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైనట్లు నమోదైంది.

### ధనియాకుల రామారావు:

గార్ల మండలానికి చెందిన బీసీ నాయకుడు ధనియాకుల రామారావు సుమారు మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. వార్డు సభ్యుడి స్థాయి నుంచి మండల పార్టీ అధ్యక్షుడి వరకు వివిధ బాధ్యతలు నిర్వహించిన ఆయన, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొంటున్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత బయ్యారం--ఇల్లందు నియోజకవర్గంలో 2014, 2018, 2023 ఎన్నికల సమయంలో పార్టీ పెద్దల సమన్వయంతో కాంగ్రెస్ విజయానికి తనవంతు కృషి చేశారని ఆయన వర్గాలు చెబుతున్నాయి. మూడు దశాబ్దాలుగా పార్టీని వీడకుండా కొనసాగుతున్న కార్యకర్తకు నామినేటెడ్ పదవిలో అవకాశం కల్పిస్తే, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందని పార్టీ శ్రేణుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### బెల్లయ్య నాయక్:

గిరిజన హక్కుల ఉద్యమంతో పాటు కాంగ్రెస్‌లో కీలకంగా పనిచేసిన ఎస్టీ నాయకుడిగా బెల్లయ్య నాయక్ పేరు కూడా వినిపిస్తోంది. గిరిజన సమస్యలపై అవగాహన, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక దృష్టి కలిగిన నాయకుడిగా ఆయనకు పార్టీ వర్గాల్లో గుర్తింపు ఉందని అనుచరులు చెబుతున్నారు. గతంలో మహబూబాబాద్ పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్ రాజకీయాల్లో బెల్లయ్య నాయక్ పేరు ప్రముఖంగా వినిపించిన సందర్భాలు ఉన్నాయి.

సీనియర్లకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్

నామినేటెడ్ పదవుల భర్తీ నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో సుదీర్ఘకాలంగా పార్టీ జెండా మోసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరం పనిచేసిన నాయకులకు అవకాశం కల్పిస్తే సంస్థాగతంగా పార్టీకి మరింత బలం చేకూరుతుందని పేర్కొంటున్నారు.

అయితే తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం తీసుకోవాల్సి ఉంది. సామాజిక సమతుల్యతతో పాటు సీనియారిటీ, పార్టీ సేవలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలను పరిగణనలోకి తీసుకుని నియామకాలు చేపట్టనున్నట్లు ఇప్పటికే వచ్చిన నివేదికలు సూచిస్తున్నాయి.

# అక్రమ స్కానింగ్ కేంద్రాలపై ఉక్కుపాదం!





లేకుండానే తన నివాసంలో సమీప బంధువు నిరోషతో కలిసి స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లింగ నిర్ధారణ కోసం గర్భిణులను తీసుకువస్తున్నట్లు గుర్తించిన నిరోష, గణేష్‌పై కూడా కేసులు నమోదు చేశారు. స్కానింగ్ మిషన్‌ను దిలీప్ అనే వ్యక్తి విక్రయించినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

## లింగ నిర్ధారణ అనంతరం గర్భస్రావాలకు పంపినట్లు అనుమానాలు

నెక్కొండ, కాశీబుగ్గ ప్రాంతాల్లో జరిగిన తనిఖీల సందర్భంగా లింగ నిర్ధారణ పరీక్షల అనంతరం ఆడ శిశువు అని తేలిన గర్భిణులను గర్భస్రావం కోసం మహబూబాబాద్‌కు చెందిన మహేందర్ అనే ఆర్‌ఎంపీ వద్దకు, అలాగే నెక్కొండ నుంచి డాక్టర్ అంజన్ కుమార్ వద్దకు పంపుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం

(ప్రీ - కాన్సెప్షన్ అండ్ ప్రీ - నాటల్ డైగ్నోస్టిక్ టెక్నిక్యూస్ (ప్రోహిబిషన్ అఫ్ సెక్స్ సెలక్షన్ ) యాక్ట్ ) 1994 నిబంధనలను ఉల్లంఘిస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, అనుమతులు లేకుండా స్కానింగ్ కేంద్రాలు నిర్వహించడం, స్కానింగ్ పరికరాలను అక్రమంగా వినియోగించడం లేదా ఈ కార్యకలాపాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడం చట్టవిరుద్ధమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి హెచ్చరించారు.

"అక్రమ స్కానింగ్, లింగ నిర్ధారణ కార్యకలాపాలకు పాల్పడేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. అనుమతి లేని స్కానింగ్ కేంద్రాలపై తనిఖీలు కొనసాగుతాయి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఆకస్మిక తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని అధికారులు తెలిపారు.

# ఆసియా క్రీడల్లో భారత్ జోరు

సాధిస్తూ పతకాల వేటలో కొత్త ఊపు తీసుకొచ్చారు. హాకీ, క్రికెట్ నుంచి ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ వరకు సత్తా చాటారు. మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని 4వ స్థానంతో ముగించారు. కొన్ని విభాగాల్లో నిరాశ ఎదురైనా.. మరికొన్ని క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు.ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఒడుదొడుకులతో సాగింది. గురువారం నాటికి ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉన్నాయి. పతకాల పట్టికలో టాప్-10 కింద నిలిచింది. అయితే చివరి రెండు రోజుల్లో సీన్ మారిపోయింది. క్రికెట్, హాకీ జట్లు పసిడి పతకాలు సాధించాయి. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లోనూ భారత క్రీడాకారులు మెరిశారు. దీంతో చివరి రెండు రోజుల్లోనే మరో 11 స్వర్ణాలు ఖాతాలో చేరాయి. భారత్ టాప్-5లోకి దూసుకొచ్చింది.ఈసారి భారత హాకీ జట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం గెలుచుకుంది. పురుషుల జట్టు కూడా మలేసియాపై 5-1తో ఘన విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో పురుషులు, మహిళల జట్లు స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. ఈ విజయాలతో రెండు జట్లూ 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించాయి. క్రికెట్‌లోనూ పురుషులు, మహిళలు స్వర్ణాలు గెలిచి భారత్ ఖాతాలో పసిడి పతకాలు జమ చేశారు. కబడ్డీలోనూ ఇరు జట్లు స్వర్ణ విజేతలుగా నిలిచాయి. ఆర్చరీలో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. ఈ విభాగంలో ఐదు స్వర్ణాలు సహా మొత్తం 9 పతకాలు సాధించారు. మహిళల వ్యక్తిగత రికర్వ్‌లో 17 ఏళ్ల కుమ్‌కుమ్ స్వర్ణం గెలిచి చరిత్ర సృష్టించింది. ఆసియా క్రీడల్లో ఈ విభాగంలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళగా నిలిచింది. మహిళల రికర్వ్ జట్టు కూడా తొలిసారి పసిడి పతకాన్ని అందుకుంది. నీరు ధండా షూటింగ్‌లో మహిళల ట్రాప్ విభాగంలో స్వర్ణం గెలిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్ వ్యక్తిగత స్వర్ణంతో మెరిసింది.భారత్‌కు అత్యధిక పతకాలు అందించింది అథ్లెటిక్స్. ఈ విభాగంలో 24 పతకాలు వచ్చాయి. ఒక స్వర్ణం, 9 రజతాలు, 14 కాంస్యాలు దక్కాయి. షూటింగ్‌లో 15, ఆర్చరీలో 9 పతకాలు లభించాయి. బాక్సింగ్, రెజ్లింగ్‌లో చెరో ఆరు పతకాలు వచ్చాయి. రెజ్లింగ్‌లో అమన్ శెహ్రావత్, సుజీత్ కల్కల్ స్వర్ణాలు సాధించగా.. లవ్లీనా బోర్గోహెయిన్, పర్వీన్ హూడా, అంకుశ్ పంఘాల్ బాక్సింగ్‌లో పసిడి పతకాలు గెలిచారు. గత ఆసియా క్రీడలతో పోలిస్తే ఈసారి భారత్ పతకాల సంఖ్య తగ్గింది. 2022 హాంగ్‌జౌ క్రీడల్లో 106 పతకాలు సాధించిన భారత్.. ఈసారి 85 పతకాలకే పరిమితమైంది. స్వర్ణాల సంఖ్య కూడా 28 నుంచి 21కి పడిపోయింది. ముఖ్యంగా షూటింగ్‌లో ఏడు స్వర్ణాల నుంచి మూడింటికి తగ్గాయి. అథ్లెటిక్స్‌లో గతంలో ఆరు స్వర్ణాలు సాధించగా.. ఈసారి ఒక్క పసిడి మాత్రమే దక్కింది. రోయింగ్, బ్యాడ్మింటన్‌లోనూ పతకాలు తగ్గాయి. టెన్నిస్, ఈక్వెస్ట్రియన్‌లో ఈసారి ఒక్క పతకం కూడా రాలేదు. పతకాల సంఖ్య తగ్గినా.. ఈసారి పలువురు భారత క్రీడాకారులు వ్యక్తిగతంగా చరిత్ర సృష్టించారు. మహిళల హాకీ జట్టు నాలుగు దశాబ్దాలకు పైగా ఎదురుచూసిన స్వర్ణాన్ని అందుకుంది. ఆర్చరీ, గోల్ఫ్, షూటింగ్, రెజ్లింగ్‌లో కొత్త రికార్డులు నమోదయ్యాయి. మొత్తంగా 20 క్రీడాంశాల్లో పతకాలు సాధించిన భారత్.. చివరి వరకు పోరాడి టాప్-5లో నిలిచింది. కొన్ని విభాగాల్లో వెనుకబడినా.. మరికొన్ని క్రీడల్లో సాధించిన అపూర్వ విజయాలు ఈ ఆసియా క్రీడలను భారత క్రీడాభిమానులకు ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా చేశాయి.కాగా.. ఆసియా క్రీడల హాకీలో భారత పురుషుల జట్టు పసిడి విజేతగా అవతరించింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మలేషియాను 5-1 గోల్స్ తేడాతో చిత్తు చేసి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఈ విజయంతో భారత జట్టు వరుసగా రెండోసారి ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన జట్టుగా నిలవడమే కాకుండా, లాస్ ఏంజిల్స్ వేదికగా 2028లో జరిగే ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించింది. ఆసియా క్రీడల చరిత్రలో భారత పురుషుల హాకీ జట్టుకు ఇది ఐదో స్వర్ణం కావడం విశేషం. జపాన్‌లోని గిఫు ప్రిఫెక్చురల్ గ్రీన్ స్టేడియంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఆట 11వ నిమిషంలోనే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అయితే, 14వ నిమిషంలో మలేషియా ఆటగాడు షెల్లో సిల్వేరియస్ ఫీల్డ్ గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. కానీ, ఆ తర్వాత భారత ఆటగాళ్లు మలేషియాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. 23వ నిమిషంలో జుగరాజ్ సింగ్ పెనాల్టీ కార్నర్‌తో, 42వ నిమిషంలో హార్దిక్ సింగ్ పెనాల్టీ స్ట్రోక్‌తో గోల్స్ సాధించి భారత్‌కు 3-1 ఆధిక్యాన్ని అందించారు. చివరి క్వార్టర్‌లో మరింత దూకుడు పెంచిన భారత్, 54వ నిమిషంలో శిలానంద్ లక్రా ఫీల్డ్ గోల్, 57వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ మరో పెనాల్టీ కార్నర్ గోల్‌తో 5-1 తేడాతో భారీ విజయాన్ని ఖరారు చేశారు.

# దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

- ఈవీఎంల పార్తిగా దుర్వినియోగం జరిగింది
- లోక్‌సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి
- మోదీ, అమిత్ షా అక్రమంగా పదవుల్లో ఉన్నారు
- కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 03 కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చా రు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో జరుగుతున్న అవకతవకల కారణంగానే ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు. "ఈ రోజు దేశం మొత్తం అక్రమ ఎన్నికల ద్వారానే నడుస్తోంది. మోదీ అక్రమ ప్రధాని, అమిత్ షా అక్రమ మంత్రి అని, దేశంలో ఎన్నికైన ముఖ్యమంత్రులందరూ అక్రమంగా ఆ పదవుల్లో ఉన్నట్టేనని అన్నారు. వాటన్నింటినీ రద్దు చేసి, కేవలం బ్యాలెట్ పత్రాలతోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చించినట్లు ఖర్గే తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి, అక్టోబర్ 3, తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి, రహదారులు,భవనాలు మరియు ప్రజలకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై మంత్రితో చర్చించారు.

## మండల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే కుంభం ని కలిసిన మండల నాయకులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి అక్టోబర్ 3 తరంగాలు**
వలిగొండ మండల కేంద్రంలోని మండల నాయకులు కార్యకర్తలు అంతా కలిసి శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సన్మానించి వారితో మాట్లాడుతూ మండల కేంద్రంలోనెలకొన్న రోడ్లు,డ్రైనేజీ, తాగునీరు,విద్యుత్, మౌలిక వసతులు తదితర సమస్యలతో పాటు గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అనంతరం వారు ప్రజలు తెలిపిన సమస్యలను వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కూడా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు,అభివృద్ధి పనులు కల్పించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి,ఉపసర్పంచ్ ములుగు మాధవి వెంకటేశం,నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు గ్రామస్తులు మీటర్లు పాల్గొన్నారు

## వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహించిన అటవీశాఖ




**నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్:3( తరంగాలు)**
వన్యప్రాణి వారోత్సవాల రెండవ రోజు వేడుకలలో భాగంగా నర్సంపేట రేంజ్ పరిధిలో ఎఫ్ ఆర్ ఓ నరేష్ ఆధ్వర్యంలో రేంజ్ కార్యాలయ ప్రాంగణంలో పరిసరాలు పరిశుభ్రం చేశారు. వన్య ప్రాణుల గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఖాల్ బయోడైవర్సిటీ పార్కులో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో రేంజ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎఫ్ ఆర్ ఓ నరేష్ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణం, పరిశుభ్రత మరియు జీవవైవిధ్య రక్షణ పై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సుధాకర్, రీనా, మరియు రేంజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారదను కలిసిన యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**•మహిళల హక్కులు, సంక్షేమం,సాధికారతపై స్నేహపూర్వక చర్చ**

హైదరాబాద్, అక్టోబర్ 3 (తరంగాలు ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారదను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేరెళ్ల శారదకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చేపట్టాల్సిన కార్యక్రమాలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై వారు స్నేహపూర్వకంగా చర్చించారు. మహిళలకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి మరింత చురుకుగా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నేరెళ్ల శారదకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించండి

**• డాక్టర్ జ్యోతి**

**నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్:3( తరంగాలు)**
జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజిరెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ బుధరావుపేట నందు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. మెడికల్ క్యాంపు లో 40 మంది విద్యార్థినిలకు రక్త పరీక్ష, థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్, అనీమియా టెస్ట్, విటమిన్ బి 12, విటమిన్ డి అనే ఐదు రకాల పరీక్షల కోసం బ్లడ్ శాంపిల్ కలెక్షన్ చేసి, టెస్ట్ అనంతరం ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు ఇవ్వడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ జ్యోతి





మాట్లాడుతూ విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనత ఉండదని, అన్ని రకాల ఆకుకూరలు, కాయగూరలు, పప్పులు, గుడ్లు లాంటి సమతుల ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం హాస్టల్ లోని స్టోర్ రూమ్, కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, విద్యార్థినుల గదులు తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఏఎన్ఎం లు జ్యోతి, భార్గవి, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, ఆశాలు భారతమ్మ, లలిత మరియు కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ కాసుల రవికుమార్, వార్డెన్ లావణ్య, హాస్టల్ ఎఎన్ఎం శారద పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమి కదలాలి





**•ఓటు హక్కు, రాజ్యాంగ విలువల రక్షణకు ఉద్యమం**

**•5న అంబేద్కర్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ పాదయాత్ర: కూటమి నేతలు**

**హనుమకొండ ప్రతినిధి , అక్టోబర్ 3 (తరంగాలు):** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం ప్రభావం చూపుతోందని ఇండియా కూటమి నాయకులు ఆరోపించారు. పౌరుల ప్రాథమిక హక్కైన ఓటు హక్కును, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కూటమి శ్రేణులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ప్రజాస్వామ్య పరిరక్షణ వారం"లో భాగంగా శనివారం హనుమకొండలోని హోటల్ హరిత కాకతీయలో ఇండియా కూటమి పార్టీల సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, డీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్నా అప్పారావు, టీజెఎస్ అధ్యక్షుడు చిల్లా రాజేంద్ర ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి దుద్దిల్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం పక్షపాత వైఖరిని వీడి స్వతంత్రంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరుపై ప్రతిపక్ష పార్టీలు పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 5న హనుమకొండలోని డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు. ర్యాలీ ముగింపులో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను బహిరంగంగా చదివి వినిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల యువజన, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామికవాదులు, అనుబంధ సంఘాలు, ప్రజలు బాధ్యతగా హాజరుకావాలని, కాలేజీ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. అక్టోబర్ 6 నుంచి 8వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, డివిజన్ల వారీగా ఇండియా కూటమి పార్టీలతో సంయుక్త సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. క్షేత్రస్థాయి కార్యకర్తలను సమీకరించి, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.
ఈ సమావేశంలో టీఎస్ మేరా కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, వరంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక అనిల్, హనుమకొండ మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్, ఐ ఎన్ టి యు సి నాయకులు కూర వెంకట్, సొసైటీ చైర్మన్లు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పోలెపెల్లి బుచ్చిరెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం





**•ప్రతి గ్రాడ్యుయేట్ బాధ్యతగా ఓటును నమోదు చేసుకోవాలి**

**•జఫర్ గడ్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డెస్క్ ప్రారంభం**

**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 3,(తరంగాలు) :** వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల కమిషన్ ఓటరు నమోదు నోటిఫికేషన్ విడుదల చేసింది. దానికి సంబంధించిన నమోదు ప్రక్రియను ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ముమ్మరం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మాజీ ఉపముఖ్యమంత్రి డా. తాటికొండ రాజయ్య సూచనల మేరకు జాఫర్ గడ్ మండల కేంద్రంలోని బాలాజీ ఇంటర్నెట్ సెంటర్ వద్ద ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.
మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల పట్టభద్రుల ఓటరు నమోదును చేపట్టడం జరిగిందని, అన్ని గ్రామాలకు గ్రాడ్యుయేట్లను ఇంచార్జీలుగా ఎంపిక చేసి నమోదు చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వచ్చే కేసిఆర్ ప్రభుత్వానికి ఈ ఎన్నిక సంకేతం కాబోతుందని అన్నారు. మంటతో ఉన్న యువతరం తమ తడాఖాను చూపించే సమయం ఆసన్నమైందని జైపాల్ రెడ్డి అన్నారు.
బీఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ నాయకులు పిన్నింటి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. నయవంచక పాలనతో నిరుద్యోగులను, విద్యార్థులను గోస పెడుతున్న రేవంత్ సర్కారుకు కర్రు కాల్చి వాత పెట్టే అవకాశం మళ్లీ పట్టభద్రుల ఓటు రూపంలో మన వద్దకు వస్తుంది ఈ అవకాశంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అందుకోసం బాధ్యతగా పట్టభద్రులం అందరం ఓటును నమోదు చేసుకోవాలని విజయ్ కోరారు. అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో సీఈఓ తెలంగాణ వెబ్సైట్ ద్వారా ఓటర్ నమోదు ప్రక్రియను జైపాల్ రెడ్డి ప్రారంభించారు. మండల కమిటీ కలిసికట్టుగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో ఫార్మ్ 18 ద్వారా దరఖాస్తులను అందుబాటులో ఉన్న అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల పట్టభద్రులకు తమ ఓటు నమోదుకు అప్పీల్ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కడారి శంకర్, నజీర్,పెంతల రాజ్కుమార్, యార సోమిరెడ్డి,కలకోట రాజనీకాంత్, జాఫర్ఘడ్ ఉప సర్పంచ్ కొత్వాల కుమార్, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, తిడుగు గ్రామ శాఖ అధ్యక్షులు రవి, సాగరం గ్రామ శాఖ ఇంచార్జి బోరగాని రాజేశ్వర్ రావు, తిడుగు ఉప సర్పంచ్ మనోహర్, యువజన నాయకులు నల్లతీగల శ్రీకాంత్, ప్రసన్న, పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం, 04 అక్టోబర్ , 2026


# సద్దుల బతుకమ్మ,దసరా వేడుకలకు రంగలీల మైదానం సిద్ధం

- ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి



వర్ధన్నపేట ప్రతినిధి , అక్టోబర్ 3 (తరంగాలు): సద్దుల బతుకమ్మ,దసరా పండుగ వేడుకలను పురస్కరించుకుని వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని రంగలీల మైదానంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో పండుగ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు.సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున మైదానం పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం,విద్యుత్ లైటింగ్, పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని చైర్మన్ సారంగపాణి తెలిపారు. ప్రజలందరూ పండుగలను ఆనందంగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపారావు, టౌన్ ప్లానింగ్ అధికారి రాజ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, రెవెన్యూ అధికారి శ్రావణ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ అనిల్, నాయకులు నేతావత్ రాజేందర్, తిరుపెల్లి కుమారస్వామి, పాక్స్ మెంబర్ బక్కతట్ల రాజ్ యాదవ్, వెంకన్న, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రాజేందర్ రెడ్డి భేటీ
- పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చ



**హైదరాబాద్, అక్టోబర్ 3 (తరంగాలు)**: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల అవసరాలు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు.భేటీలో పరస్పరం శు భాకాంక్షలు తెలియజేసుకున్న నాయకులు, నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# లింగాల కేదారి కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 3,తరంగాలు** : బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఇటీవల జరిగిన విషాదకర అగ్ని ప్రమాదంలో మృతి చెందిన లింగాల పుష్పలత – కేదారి దంపతుల కుటుంబాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందజేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డితో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు హన్మకొండలోని వారి నివాసానికి వెళ్లి చెక్కులను అందించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో దంపతులను కోల్పోయిన కుటుంబానికి జరిగిన నష్టం ఎంతో బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో ప్రభుత్వం మరియు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఆకలితో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు లింగాల కేదారి దంపతులు ఎంతో మందికి ఆకలి తీర్చిన గొప్ప మనసున్న దంపతులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయాన్ని అందించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అధికారులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం





- ఈ నెల 11 నుంచి 21 వరకు వైభవంగా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు

**హనుమకొండ ప్రతినిధి , అక్టోబర్ 3 (తరంగాలు)**: భద్రకాళి దేవాలయంలో నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌కు ఆలయ కార్యనిర్వహణ అధికారి సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆహ్వాన పత్రికను శనివారం కలెక్టరేట్‌లో అందజేశారు.భద్రకాళి దేవాలయంలో ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం, అమ్మవారి ఊరేగింపు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శరన్నవరాత్రి మహోత్సవాల్లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ ఈవో సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు కోరారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి





- సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి , అక్టోబర్ 3 (తరంగాలు)**: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ పరిధిలోని ఆర్టీసీ డిపోల్లో ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి హనుమకొండ డిపో పరిధిలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆర్టీసీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం, మెరుగైన పని పరిస్థితుల కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంస్థ బలోపేతంతో పాటు కార్మికుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని ఆర్టీసీ కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోరటి వెంకన్నను కలిసిన వేముల సదానందం

- వల్లంకి తాళం' గ్రంథాన్ని అందజేసిన ప్రజావాగ్గేయకారుడు

**వనస్థలిపురం, అక్టోబర్ 3 (తరంగాలు ప్రతినిధి )**: ప్రముఖ ప్రజావాగ్గేయకారుడు, తెలంగాణ శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్నను తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు.వనస్థలిపురంలోని బీఎన్ రెడ్డి కాలనీలో ఉన్న గోరటి వెంకన్న నివాసంలో జరిగిన ఈ భేటీలో ఆయన రచించిన 'వల్లంకి తాళం' (పిట్ట గొరికిన పండు పోలిన కవితలు) గ్రంథాన్ని వేముల సదానందం ఆయనకు బహూకరించారు. సాహిత్యం, తెలంగాణ ఉద్యమం, ప్రజా సమస్యలు, మీడియా రంగానికి సంబంధించిన పలు అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, తెలంగాణ ఉద్యమకారులు పాశం యాదగిరి, చేగూరి మల్లేశం, సాదు శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణప్రసాద్ మోమోరియల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : శ్రీ కృష్ణప్రసాద్ మోమోరియల్ పోలీస్ సంక్షేమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ఆధ్వర్యంలో చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని పాఠశాలలో ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు,ఉపాధ్యాయులు,చిన్నారులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 04 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి





### ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం - - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 3,తరంగాలు** :దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇండియా కూటమి పార్టీల సంయుక్త విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదీన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు ఇండియా కూటమి భాగస్వామ్య భక్షాల ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అక్టోబర్ 6,7,8 తేదీల్లో మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు, తీర్మానాలు నిర్వహించి ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ గళాన్ని బలంగా వినిపిస్తామని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. బీజేపీ అంటేనే ఈడి, సీబీఐ ద్వారా నాయకులను భయభ్రతులను గురిచేసి దారుణమైన చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, టీజేఎస్ అధ్యక్షులు జిల్లా రాజేంద్రప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దుద్దిల్ల శ్రీను బాబు,టీఎస్ మేరా కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, వరంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక అనిల్, హనుమకొండ మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్, ఐ ఎన్ టి యు సి నాయకులు కూర వెంకట్, సొసైటీ చైర్మన్లు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పోలెపెల్లి బుచ్చిరెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న,చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కూటమినేతల పాల్గొన్నారు.



## రైలు ఢీకొని 500 గొర్రెలు మృతి

- బాధిత గొర్రెల కాపరి కుటుంబానికి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శ.. రూ.లక్ష ఆర్థిక సాయం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సీ, అక్టోబర్ 3 (తరంగాలు):** బీబీనగర్--కొండమడుగు మెట్టు--ఘట్కేసర్ సరిహద్దు ప్రాంతంలో దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో సుమారు 500 గొర్రెలు మృతి చెందిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన గొర్రెల కాపరి బాలబోయిన కిష్టయ్య యాదవ్ కుటుంబాన్ని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం పరామర్శించారు.ఈ ప్రమాదంలో బాలబోయిన కిష్టయ్య యాదవ్‌తో పాటు ఆయన కుమారులు నరసింహ, బాలయ్య, శేఖర్ కుటుంబాలకు చెందిన సుమారు రూ.40 నుంచి రూ.50 లక్షల విలువైన గొర్రెలు మృతి చెందడంతో వారు తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్ రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఈ కష్ట సమయంలో తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రైలు ప్రమాదంలో సుమారు 500 గొర్రెలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన కుటుంబానికి గొల్లకురుమలు అండగా నిలవాలని కోరారు. బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని కొంతైనా భర్తీ చేసేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోమ్ రమేష్ కురుమ, గండు బిక్షపతి, కొత్తపల్లి జంగయ్య, జాల జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- పంట నష్టంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి.. సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలి




**నల్లగొండ, అక్టోబర్ 3 (తరంగాలు):**
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార చర్యలు చేపట్టాలని అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభ ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రైతు సంఘం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో కరువు, పంట నష్టాన్ని కేంద్ర బృందాలతో పరిశీలింపజేసి కేంద్రం నుంచి సహాయం పొందేందుకు ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు మరింత నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని, రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.నవంబర్ 15 నుంచి కిసాన్ సభ మహాసభలునవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ తెలిపారు. నవంబర్ 15న లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 2 వేల మంది రైతు ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.వ్యవసాయ రంగ పరిరక్షణ, రైతుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణను మహాసభల్లో రూపొందిస్తామని పేర్కొన్నారు.రైతు సమస్యలపై సమగ్ర చర్చగత మూడేళ్ల రైతు ఉద్యమాలను సమీక్షించి, రాబోయే మూడేళ్ల కార్యాచరణను మహాసభల్లో రూపొందించనున్నట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ తెలిపారు. పంటల బీమా, గిట్టుబాటు ధర, దిగుమతులు, సాగునీరు, విద్యుత్, భూసమస్యలు, కరువు సహాయం తదితర అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలను మార్చుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న పేద, మధ్యతరగతి రైతుల భూముల సమస్యలను పరిష్కరించాలని, కరువు ప్రభావిత రైతులకు పరిహారం అందించాలని కోరారు. మహాసభలను విజయవంతం చేసేందుకు రైతులు, ప్రజలు, మేధావులు, మీడియా సహకరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరపల్లి వెంకటేశ్వర్లు నాయకులు నారీ ఐలయ్య, బండ శ్రీశైలం, ఎండి హాశం,కందాల ప్రమీల, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, దండంపల్లి సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.




# పాలనలో సమన్వయ లోపం

- ఆర్థిక విషయంలో మంత్రులకు లేని స్వేచ్ఛ
- ముఖ్యమంత్రి రేవంత్ తీరు బాగున్నా ఎంపికలో పొరపాట్లు
- చట్టం అవినీతి పరులకు చుట్టమవుతుంది.
- ఉద్యమాలకు యువతరమే పునాది
- ఓటు తొలగింపు నేరమే
- మీట్ ద ప్రెస్లో కూనంనేని




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం: రాష్ట్ర ప్రభుత్వ పాలనలో సమన్వయం లోపించిందని అది ప్రజల్లో వ్యతిరేకతను పెంచుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు బాగున్నా అనేక అంశాలకు సంబంధించి ప్రాధాన్యత ఎంపికలో పొరపాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య మూలాలు దెబ్బతింటున్నాయని పునాదిగా నిలిచిన ఓటు హక్కును తొలగించడం నేరమేనని స్పష్టం చేశారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో శనివారం మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని కూనంనేనితో ఖమ్మంలో నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ యువతరం ప్రజా ఉద్యమాలకు పునాదిగా నిలిచిందని నాటి స్వాతంత్రోద్యమం, సాయుధ తెలంగాణ పోరాటం, తెలంగాణ సాధనోద్యమం, పేదల పక్షాన కమ్యూనిస్టు పార్టీ సాగించిన అనేక పోరాటాల్లో యువతరమే ముందు నిలిచిందన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జన్జీ ఉద్యమించడంతో దిమాగి నక్సల్స్ పేరుతో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సర్ పేరుతో ఓట్ల తొలగింపు నేరమని ప్రజాస్వామ్యానికి ఓటే మూలస్తంభమని దానిని తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడవడమేనన్నారు. 60 కోట్ల భోఫోర్స్ కుంభకోణం కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతే లక్షల కోట్ల కుంభకోణాలు చోటు చేసుకున్న బిజెపి ప్రభుత్వాన్ని ఏవిధంగా శిక్షించాలని ప్రశ్నించారు. జ్ఞానేష్కుమార్ దిగిపోవాల్సిందేనని లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధృతం అవుతుందన్నారు. ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని కొద్ది మంది చేతుల్లో సంపద పోగుపడుతుందని తెలిపారు. జర్నలిస్టులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉన్న సొమ్మును సరైన రీతిలో ఈ ప్రభుత్వానికి ఖర్చు చేయడం చేతకావడం లేదన్నారు. ఆర్థిక వ్యవహారాలు కేంద్రీకృతమవుతున్నాయని వివిధ శాఖల్లో ఖర్చు పెట్టే అవకాశం లేకుండా పోయిందని మంత్రులు స్వేచ్ఛగా పాలన చేసే పరిస్థితి లేదన్నారు. దీనితో కొత్త పంచాయతీలు పుట్టుకొస్తున్నాయన్నారు. కొన్ని హామీలు నెరవేర్చిన అది చెప్పుకునే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని సాంబశివరావు తెలిపారు. బొగ్గు దొంగతనం అన్న ప్రచారంలోనూ కాంగ్రెస్ నిజాలను ప్రజలకు వివరించలేకపోయిందన్నారు. ధరణి వల్లనే బిఆర్ఎస్ ఓడిపోయిందని ఇప్పుడు కాంగ్రెస్ కూడా సరైన రీతిలో వ్యవహరించకపోతే ముప్పు తప్పదన్నారు. ఏ ప్రభుత్వమైనా నిషేధిత జాబితాను కొనసాగిస్తారని కానీ చిన్న చిన్న పొరపాట్లు పెద్ద ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుభవదారు కాలాన్ని రద్దు చేయడం మళ్లీ భూ యజమానులకు ఊతమిచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకో సమర్థవంతంగా నడపలేకపోతుందన్న భావన వ్యక్తమవుతుందన్నారు. మిత్రపక్షంగా ఉన్న తమకు తెలపకుండానే మా అనుబంధ సంఘాన్ని ఆర్టీసి ఎన్నికల్లో ఓడించేందుకు ప్రయత్నం చేయడం ఓ మంత్రి కమ్యూనిస్టు సంఘాలను ఉద్దేశించి మాట్లాడటం ఇబ్బందికరమన్నారు. కమ్యూనిస్టు యూనియన్లను గెలవనివ్వవద్దన్న ఆయన తీరు సరి కాదని సాంబశివరావు తెలిపారు. ఎంఎల్సి ఎన్నికల్లో పోటీ చేయాలా ఎవరికి మద్దుతు ఇవ్వాలా అన్న దానిపై ఇంకా నిర్ణయించలేదన్నారు.కొత్తగూడెం నియోజక వర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జోక్యంపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అన్ని నియోజక వర్గాల మాదిరి కొత్తగూడెంలో కూడా పర్యటిస్తే తప్పులేదు కానీ తరచూ పర్యటనలు చేయడం శత్రుపక్ష శాసన సభ్యుని పట్ల వ్యవహరించడం సరికాదన్నారు. అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్నారు. మిత్రపక్ష శాసనసభ్యుడు ఉన్న చోట అంతగా పట్టించుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కమ్యూనిస్టుల నైతిక మద్దతు కాంగ్రెస్ గెలుపులో కీలక భూమిక పోషించిందన్నారు. ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కమ్యూనిస్టులు విడివిడిగా పోటీ చేయడాన్ని ప్రస్తావిస్తూ కలిసిపోతే తప్ప రెండు పార్టీలు విడివిడిగా ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొనక తప్పదన్నారు. ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టినప్పుడు మిత్రపక్షంగా సమర్థిస్తామని ప్రజలకు నష్టం జరిగే కార్యక్రమాలకు సంబంధించి ప్రశ్నించక తప్పదని తెలిపారు. ప్రశ్నించే వారి పట్ల గత ప్రభుత్వం మాదిరే వ్యవహరిస్తూ ముందస్తు అరెస్టులు, ఆందోళనలు అణిచివేతలు చేస్తే గత ఫలితమే పునరావృతమవుతుందన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి తలకు తీవ్రమైన గాయాలు

- అత్యవసర మెదడు శస్త్రచికిత్సతో రోగి ప్రాణాలు నిలబెట్టిన మలక్ పేట్ యశోదా వైద్యులు
- రోడ్డు ప్రమాద బాధితుల్ని కాపాడడంలో సత్వర స్పందన,అధునాతన వైద్యం అత్యంత కీలకం




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఖమ్మం : తీవ్రమైన రోడ్డు ప్రమాదాల్లో తలకు బలమైన గాయం తగిలినప్పుడు మెదడులో రక్తస్రావం, వాపు ఏర్పడి పుర్రె లోపల ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంటుంది.ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో మెదడుపై ఒత్తిడిని తగ్గించేందుకు పుర్రె లోని కొంద ఎముక భాగాన్ని తాత్కాలికంగా తొలగించాల్సి రావచ్చు. రోగి పరిస్థితి మెరుగుపడి తదుపరి శస్త్రచికిత్సకు అనుకూలంగా మారిన తర్వాత తిరిగి అమర్చేందుకు వీలుగా తొలగించిన బేసి ప్లాప్ను భద్రపరచవచ్చు. ఇలాంటి క్లిష్టమైన కేసులో ఖమ్మం జిల్లా అశ్వాపురానికి చెందిన 29 ఏళ్ళ చింతల సురేష్ మలక్ పేట్ యకోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా టీస్ ఫ్లాప్ రీప్లేస్మెంట్ క్రానియోప్లాస్టీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో సురేష్ కు తీవ్రమైన ట్రామాటికి ట్రెయిన్ ఇంజ్యూరీ ఏర్పడింది. లెఫ్ట్ ఫ్రంటల్ సల్స్మరల్ హెమరేజ్, హెమరేజిక్ కంట్యూషన్, మాన్ ఎఫెక్ట్స్, మిడ్లైన్ షిఫ్ట్ వంటి తీవ్రమైన సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో తొలిదశలో ఆఫ్ట్ ఫ్రంట్-టెంటెక్-పెరైటల్ డీకంప్రెసివ్ క్రానియక్టమీతో పాటు అవసరమైన న్యూరోసర్జికల్ చికిత్స నిర్వహించారు. ఆ సమయంలో తొలగించిన పుర్రె ఎముక భాగమైన టీసీ సాప్ను యాంటీరియర్ అల్డామినల్ వాల్లో భద్రపరిచారు. తొలి శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న సురేష్ పుర్రెలో ఏర్పడిన క్రానియక్టమీ పెక్ట్ తదుపరి చికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు.సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ జిట్ల పర్యవేక్షణలో టీసీ పాప్ రిప్లేస్మెంట్ ఇనియోప్లాస్టీ నిర్వహించారు. ప్రమాదంలో మెదడుకు తీవ్ర గాయాలు రోడ్డు ప్రమాదంలో సురేష్ కు లెఫ్ట్ ఫ్రంటల్ సెట్యూరల్ హెమరేజ్తో పాటు హెమరేజి కంట్యూషన్, మాన్ ఎఫెక్ట్, మీడ్లైన్ షిఫ్ట్ ఏర్పడ్డాయి. అలాగే ట్రైలేటరల్ ఫ్రంటల్, ముఖ్యంగా ఎడమవైపు ఎక్కువగా, టెంపోరల్ నిల్కల్ స్పిసిస్టోసట్రాన్నియిడ్ హెమరేజ్ నమోదైంది.దీంతో పాటు రైట్ ఫ్రంటోటెంపోరల్ సట్యూరల్ హెమరేజ్, ఫాల్సైన్ నిబ్యూరల్ హెమరేజ్, డిఫ్యూజ్ సెరిబ్రల్ ఎడిమా కూడా ఉన్నాయి.రైట్ పెరైటల్, స్క్వామస్,మాస్టాయిడ్ టెంపోర్టెల్ టీన్నె ఫ్రాక్చర్స్, అలాగే రైట్ ఎక్సర్నల్ అడిటరీ కెనాల్ యాంటీరియర్ వాల్ ఫ్రాక్చర్ కూడా ఏర్పడ్డాయి. ఈ తీవ్రమైన మెదడు గాయాల నేపథ్యంలో లెఫ్ట్ ఫ్రంటో టెంపోరో- పెరైటల్ డీకంప్రెసివ్ క్రానియక్టమీ, డ్యూరోటమీ, నిబ్యూరల్ హెమరేజ్ ఎవాక్యుయేషన్, లెఫ్ట్ ఫ్రంటల్ కంట్యూషన్ ఎవాక్యుయేషన్, సిస్టర్నోటమీనిర్వహించడం జరిగింది.యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన

రోడ్డు ప్రమాదాల్లో సంభవించే తీవ్రమైన తల గాయాలకు సకాలంలో నిపుణులైన వైద్యుల పరీక్ష. అవసరమైన న్యూరోసర్జికల్ చికిత్స అత్యంత కీలకమని మలక్ పెట్ యుశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఆసుపతి డైరెక్టర్ గోరుకంటీ పవన్ , యూనిట్ హెడ్ కె.శీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, తీవ్రమైన టామాటిక్ బ్లెయిస్ ఇంజ్యూరీస్ తో పాటు తదనంతరం అవసరమయ్యే రీసెన్సక్టివ్ న్యూరో సర్జికల్ ప్రొసీజర్స్ నిర్వహించేందుకు న్యూరోసర్జరీ, న్యూరో కిటికల్ కేర్, అధునాతన డయాగ్న స్టిక్ సేవలు.బహుళ విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.శరీరంలో బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తలకు తీవ్రమైన గాయం తగిలిన తర్వాత స్పృహ కోల్పోవడం, విడిపడి వాంతులు, తీవ్రమైన తలనొప్పి, సీజర్స్, అసాధారణ ప్రవర్తన, అధిక నిద్రమత్తు లేదా శరీరంలో బలహీనత ఉంటే లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## ఇంద్లాతండా గ్రామంలో కార్డన్ సెర్చ్

- పోలీసుల స్వాధీనంలో 33 వాహనాలు



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 3, ( తరంగాలు)**: భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు ఆధ్వర్యంలో. శనివారం తెల్ల వారుజామున ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బందితో కలిసి కొమరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్లాతండా గ్రామం లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిం చారు. 30 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోల ధ్రువపత్రాలు పరి శీలించి సరియైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. గ్రామంలో అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తించిన వెం టనే స్థానిక పోలీసులకు సమా చారం అందించాలని సూచిం చారు. అలాగే గంజాయి వంటి అక్రమ మాదకద్రవ్యాల విక్ర యాలు, నిల్వలు, గుడుంబా తయారీ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచ దంతో పాటు, విలువైన, విశ్వసనీయ సమాచారాన్ని అందించిన వారికి తగిన ప్రో త్సాహక బహుమతులు అంద జేస్తామని తెలిపారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, టీజీఎస్పీ సిబ్బంది కలిపి మొత్తం 60 మంది పోలీసులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన పని చేసే జర్నలిజం వ్యవస్థ అవసరము

- రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి



**నల్గొండ-- అక్టోబర్ 3 (తరంగాలు )**ప్రజల పక్షాన పని చేసే జర్నలిజం వ్యవస్థ అవసరమని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి అన్నారు.రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సామాజిక మాధ్యమాలపై నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన జర్నలిజాన్ని ప్రజలకు అందించేందుకు, అలాగే వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా జర్నలిస్టులకు ఉపయోగపడుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులకు ఉద్దేశించి ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అక్టోబర్ 12న నాగార్జునసాగర్ లో కూడా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సామాజిక మాధ్యమాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జర్నలిజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా ప్రభావం చాలా ఎక్కువగా ఉందని, దీన్ని సక్రమంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ పత్రిక స్వేచ్ఛ, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా, విస్తృతార్థాలు, వర్కింగ్ జర్నలిస్ట్, వృత్తి పరమైన జర్నలిస్టులు తెలుసుకోవాల్సిన ప్రధాన చట్టాలు ,తదిత అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ప్రతి పౌరుడు జర్నలిస్టులా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి పరిస్థితులలో వార్తల్లో ఏది నిజం, ఏది అబద్ధమో ప్రజలకు తెలిసేలా వార్తలందించాలని, ఏ ఐ,సోషల్ మీడియా వాడకాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇది జర్నలిస్టులకు ఎంతో అవసరమని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో మంచి తోపాటు, చెడు కూడా సంభవించే అవకాశం ఉందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సద్వినియోగం అయ్యేలా జర్నలిస్టులు కృషి చేయాలని, రిపోర్టర్లు నిరాధార వార్తలు రాయవద్దని కోరారు.ఈ సందర్భంగా ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ పై టైమ్స్ అఫ్ ఇండియా ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియా పై నరసింహస్వామి జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చారు.నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ,జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు గార్లపాటి. కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓ ఎస్ డి రహమాన్,పి ఆర్ ఓ శైలేశ్వర్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## సంకల్పయాత్రకు స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు

- తిరుపతి నుంచి వారణాసి వెళ్తు భద్రాద్రి జిల్లాకు చేరుకున్న సేవా సంకల్పయాత్ర



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 3, ( తరంగాలు)**: భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ప్రధానమం త్రిగా పాతికేళ్ల ప్రస్థానం పూర్తి చేసిన సందర్భంగా చేపట్టిన సేవాసంకల్ప యాత్ర తిరుపతి నుంచి వారణాసి వరకు కొనసా గుతుంది.తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపీ మంత్రి నారా లోకేష్ పిలుపుమేరకు (సాప్) స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, తెలుగు నాడు స్టేట్ ఫెడరేషన్ నాయకులు రవి నాయుడు, ప్రణయ్ గోపాల్ విశాఖపట్నం మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ వారి ఆధ్వర్యంలో సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నారు. యాత్ర భద్రాద్రి జిల్లా చేరుకొని భద్రాచలం రామాలయం దర్శనం అనంతరం ఇల్లందుకు చేరుకుంది. వారికి తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా వంశీ మాట్లాడుతూ, ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధిలో కొనసాగిస్తుందని తెలిపారు. తెలంగాణలో కూడా తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో విజయవాడ కనకదుర్గ గుడి బోర్డు మెంబర్ హరిత, పొగాకు జయరాం, సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, వార్డు సభ్యులు అఖిల్, దాసరి గోపాలకృష్ణ, పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 04 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# వృద్ధిని దీనస్థితి చూసి చలించిన ప్రజలు



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 3, ( తరంగాలు):** అతనోక అభాగ్యుడు కన్న కొడుకు తోడుండాల్సిన భార్య కళ్ళముందే కాలం చేశారు. ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ పక్కన ఏతలగడ్డ తండాలో గుగులోత్ దేవల అనే వృద్ధుడు అత్యంత దయానియా స్థితిలో జీవనం సాగిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే గుగులోతు దేవ్ల (తండ్రి లేటు ) వాళ్ల కుటుంబం అంతా చనిపోవడంతో ప్రస్తుతం ఒంటరి వాడయ్యాడు. భార్య నీల కొడుకు రవి మరణించాక అతనికి కనీసం ఉండటానికి ఇల్లు తినడానికి తిండి లేని పరిస్థితి ఏర్పడింది. నడవలేని స్థితిలో ఉన్న దేవ్లా స్థానిక కరెంట్ ఆఫీస్ నందు చుట్టుపక్క ఇళ్లలో, షాపుల వద్ద భిక్షాటన చేస్తూ ఒక పుట్టా తిని తినక ఎండకు ఎండుతు వానకు తడుస్తూ సరియైన వసతి లేక ఈ వృద్ధుడు తీవ్ర ఇబ్బంది పడుతూ కాలం యాల్ల దిస్తున్నాడు. కనీసం ఇతని ఆరోగ్యం కూడా బాగాలేదు ఇతనిని చూసి స్థానిక కరెంట్ ఆఫీస్ ప్రజలు బాద పడుతున్నారు. ఒకప్పుడు కుటుంబంతో కళకళలాడిన ఇతని జీవితం ఇలా రోడ్డు పాలు కావడం చూస్తుంటే చాలా బాధగా ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ఇల్లందు మండల అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ అతనితో మాట్లాడితే రేషన్ కార్డు లేదని , పెన్షన్ కూడా రావడంలేదని తెలిపారు. సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో ఇతనికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఇతని పరిస్థితిని అర్థం చేసుకొని ట్రై సైకిల్ నడపలేకపోతున్నాడు వెంటనే ఇతనికి పెన్షన్ తో పాటు చార్జర్ బండి, ఉండటానికి తగిన వసతి కల్పించి, ఇతనికి వికలాంగుల సర్టి పీకేట్ ఇప్పించి వికలాంగుల పెన్షన్ అందేలా చూడాలని టిడిపి ఇల్లందు మండల అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ స్థానిక అధికారులను కోరారు.

# సహకార సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**సంగెం అక్టోబర్ 3 తరంగాలు**

మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఎఫ్ ఎస్ సి ఎస్ కాపులకనపర్తి సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన 250 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం,షాపింగ్ కాంప్లెక్స్ ను జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాపులకానిపర్తి సొసైటీ అంటే తనకు ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు.సహకార వ్యవస్థ ద్వారా రైతుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు. సొసైటీ రైతులకు ప్రత్యేకంగా 1907 మందికి 14.77 కోట్ల రైతు రుణమాఫీ చేశామని అన్నారు.రైతుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సహకార సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.స్థానిక నాయకత్వం ఎంత బలంగా పనిచేస్తే, ప్రభుత్వం నుంచి అంతే స్థాయిలో ప్రోత్సాహం అందుతుందని అన్నారు.రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా ఈ గోదాం, సొసైటీ కార్యకలాపాలకు ఉపయోగపడేలా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని,సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తుందని, రాష్ట్రంలో ప్రథమంగా మహిళలతో పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ నీరజ , జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్, బ్యాంక్ సీఈఓ రమణ చారి, స్థానిక సర్పంచ్ పులి రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు

- ఎం ఈ ఓ రాయల వీరాస్వామి

**పాలేరు ఆర్సీ, అక్టోబర్ 3 (తరంగాలు ) :** ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు విద్యార్థులకు అందుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి అన్నారు. శనివారం ఎంపీపీస్ కూసుమంచి ఎస్ సి కాలనీలో ప్రభుత్వ ఉచిత ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్టుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా పాఠశాలకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వారు ఉచితంగా టీవీని బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు భాస్కర్ కు అలాగే మండల విద్యాశాఖ అధికారి ఆర్ వీరస్వామికి కూసుమంచి మండల గ్రామ పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి, మహిపాల్, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, వార్డు సభ్యులు ఆన్తోటి వెంకన్న, చెరుకుపల్లి వీరయ్య, మహిపాల్, యూత్ సభ్యులు, ఏ ఏ పీసీ చైర్మన్ మంద మహేశ్వరి,అలాగే ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షులు బయాన బాబురావు, పాఠశాల సిబ్బంది, మండల వనరుల కేంద్ర సిఆర్పిలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెవైఎం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మంద చంద్రశేఖర్ గౌడ్



**పాలేరు ఆర్సీ, అక్టోబర్ 3 (తరంగాలు ) :** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ కమిటీని శనివారం ప్రకటించారు.జిల్లా అధ్యక్షులు శాసనాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కూసుమంచి మండల కేంద్రానికి చెందిన మంద చంద్రశేఖర్ గౌడ్ ఖమ్మం జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సేవా కార్యక్రమాలను గుర్తించిన జిల్లా కమిటీ చంద్రశేఖర్ గౌడ్ కి ఈ పదవీ బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్.కోటేశ్వరరావు,యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే,బిజెవైఎం జిల్లా అధ్యక్షులు శాసనాల శ్రీరామ్,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.చంద్రశేఖర్ గౌడ్ నియామకం పట్ల పార్టీ శ్రేణులు,కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# మహాత్మాగాంధీవిగ్రహంధ్వంసం



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 3 (తరంగాలు)** తిరుమలయపాలెం మండలంలోని సుబ్లేడ్ గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం స్థానికుల దృష్టికి రావడంతో ఘటన వెలుగులోనికి వచ్చింది. జాతిపిత విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని గ్రామస్తులు కోరారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులను త్వరితగతిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ఘటన ఖండిస్తూ గ్రామంలో ప్రశాంత వాతావరణము నెలకొనేలా సహకరించాలని స్థానికులు పిలుపునిచ్చారు. ధ్వంసమైన జాతిపిత విగ్రహాన్ని వెంటనే పునరుద్ధరించడం తోపాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు భద్రత చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో ముందుంటానని ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి అక్టోబర్ 3 తరంగాలు**

వలిగొండ ప్రజల వినతులపై ఎమ్మెల్యే కుంభం తక్షణ స్పందన అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి ఆదేశాలువలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు తదితర సమస్యలతో పాటు గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే కి వివరించారు.ప్రజలు తెలిపిన సమస్యలను ఎమ్మెల్యే విని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కూడా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు,అభివృద్ధి పనులు కల్పించే దిశగా నిరంతరం అభివృద్ధిలో ముందుంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మలుగ మాధవి వెంకటేశం, నాయకులు మైసోల్లా రామనర్స్, లక్ష్మీ నర్స్, మత్స్యగిరి, నరసింహ, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ తోనే భవిష్యత్తు

ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 03 (తరంగాలు ):** మహబూబాబాద్ జిల్లా భవిష్యత్ అంతా సౌర విద్యుత్ దేనని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా గరిష్టంగా రూ. 78,000 వరకు రాయితీ లభిస్తుందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ దర్శన్ కుమార్ పేర్కొన్నారు. మానుకోట పట్టణాన్ని సంపూర్ణ హరిత నగరంగా (గ్రీన్ సిటీ) తీర్చిదిద్దేందుకు ప్రతి వార్డులో కనీసం 100 కుటుంబాలు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీనా సోలార్ హబ్స్ ఆధ్వర్యంలో టీజీఎన్ పీడీసీఎల్ సహకారంతో సోలార్ సేవా సేతు అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు కరెంట్ బిల్లుల భారం పూర్తిగా తప్పుతుందని తెలిపారు.బ్యాంకు రుణ సదుపాయాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీనా సోలార్ హబ్స్ ఎండీ తేజావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యుత్ కొరతను అధిగమించడానికి సౌర శక్తే మేలైన ప్రత్యామ్నాయమని స్పష్టం చేశారు.ఎల్ నినో ప్రభావం బొగ్గు నిల్వలు తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి సిద్ధమైన సూర్యరశ్మితో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని వివరించారు మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానించడం ద్వారా నెట్ మీటరింగ్ విధానంలో ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ హీరాలాల్ ఏఈలు వెంకటేశ్వర్లు, సంగీత, హరీష్, ఏఈ (కమర్షియల్) శ్రీధర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు ముత్యం వెంకన్న, లక్ష్మీనారాయణ, దిలీప్, నిమ్మల శ్రీనివాస్, చిదిరాల అరుణ, జ్ఞానేశ్వర్, ప్రముఖులు నందులాల్, సుధాకర్, సురేష్, రాంబాబు, కుమారస్వామి, పాషా, దేవేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మొక్కల పంపిణీ





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 03(తరంగాలు ):** వరంగల్ జిల్లా మెతరాజుపల్లి గ్రామానికి చెందిన మంద బాబురావు, వరంగల్ లేబర్ కాలనీకి చెందిన సమ్మెట శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న మొక్కలను బహుకరించారు.ఈ సందర్భంగా వారి కుటుంబాలకు మందార మొక్కలను అందజేశారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించాలంటే విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు పెళ్లి రోజు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సందర్భంగా మొక్కలు నాటి వాటిని వృక్షాలు అయ్యే వరకు సంరక్షించాలని కోరారు. పర్యావరణంపై అవగాహన ఉన్నా చాలా మంది శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు జూన్ నెల పూర్తి కావస్తున్నా తగిన వర్షాలు పడకపోవడానికి చెట్లను నరకడమే కారణమని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో వర్షాలు పడక పంటలు పండక భూమి వేడెక్కి తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.అందుకే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి రక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఇరు కుటుంబాల బంధువులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో రోడ్డు భద్రతపై దృష్టి సారించాలని విజ్ఞప్తి



**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 03(తరంగాలు ):** మహబూబాబాద్ పట్టణంలో రోడ్డు భద్రతపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రోటరీ క్లబ్ జనరల్ సెక్రెటరీ శంతన్ రామరాజు అన్నారు పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు.ముడుకొట్ల సెంటర్ ముత్యాలమ్మ సెంటర్ సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్ ఏరియా ఆసుపత్రి ఎస్పీ ఆఫీస్ రోడ్డు వంటి ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు రైల్వే అండర్ బ్రిడ్జి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తగిన సూచిక బోర్డులు భద్రతా చర్యలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు పట్టణంలో రోజూ వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో రోడ్డు భద్రతపై అందరూ దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 04 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఎమ్మెల్యే నాగరాజుపై తప్పుడు ప్రచారం సహించేది లేదు..

- ఎన్‌టీవీ యాజమాన్యం వెంటనే క్షమాపణ చెప్పాలి
- క్షమాపణ చెప్పకుంటే ఎన్‌టీవీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్



**ఐనవోలు , అక్టోబర్ 3 (తరంగాలు ప్రతినిధి ):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజుపై తప్పుడు ఆరోపణలు, నిరాధార వార్తలను ప్రచారం చేస్తే సహించేది లేదని ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్ హెచ్చరించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని వివిధ రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న నాగరాజుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక కొందరు ఫేక్ న్యూస్, తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల పారదర్శకంగా జరిగిన పీఏసీఎస్ వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించిన చైర్మన్లు, డైరెక్టర్ల నియామకాలపై ఎన్‌టీవీ ప్రసారం చేసినట్లు పేర్కొంటున్న కథనాలను నిరసిస్తూ శనివారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో నిరసన చేపట్టిన నాయకులు, కార్యకర్తలు ఎన్‌టీవీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నకరకంటి మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. సంబంధిత అంశంపై తప్పుడు కథనాలను ప్రచురించినందుకు ఎన్‌టీవీ యాజమాన్యం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్‌టీవీ కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి పాక్స్ చైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి , కల్లెడ పాక్స్ చైర్మెన్ పిన్నింటి అనిల్ రావు,దర్గా కాజీపేట పిఏసిఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి, ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల పోరం అధ్యక్షులు పోలపల్లి శివశంకర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పనిదినాల్లోనే ఆర్సీ డీఎల్ కార్డుల డెలివరీ

- వాహనదారులకు ఆర్టీఏ భరోసా



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 03(తరంగాలు ):**మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఎలాంటి పెండింగ్ ఆర్సీ డీఎల్ కార్డులు లేవని ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరిస్తున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. కార్యాలయం "స్పీడీ డిస్పోజ్ ఎర్లీ డిస్పాచ్" లక్ష్యంతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. వాహనదారుల్లో చాలామంది తమకు ఆర్సీ,డీఎల్ కార్డులు అందలేదని ఆర్టీఏ కార్యాలయానికి వస్తున్నారని, అయితే ఇక్కడ ఎలాంటి పెండింగ్ లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఆర్సీ డీఎల్ కార్డును ఆధార్‌లో ఉన్న చిరునామాకు స్పీడ్ పోస్టు ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ అయిన 7 పనిదినాల్లోపు కార్డు ఇంటికి చేరుతుందని ఒకవేళ రాకపోతే ముందుగా సమీప పోస్టాఫీసులో విచారించాలని ఆ తర్వాత కూడా అందకపోతే నేరుగా ఆర్టీఏ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

### సేవలకు కాలపరిమితి ఇలా

1-ఎల్ఎల్ఆర్ దరఖాస్తు ప్రక్రియ - గంటలోపు పూర్తి 2- డీఎల్ ఆర్సీ కార్డులు 3-7 పనిదినాల్లో స్పీడ్ పోస్టు ద్వారా ఇంటికి 4- కమర్షియల్ వాహనాల ఆర్సీ, పర్మిట్ ఎఫ్సీ - అదే రోజు డెలివరీ కమర్షియల్ వాహనాల పత్రాల కోసం వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రక్రియ పూర్తయిన వెంటనే అదే రోజు పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు.

## ఆరోపణలు కాదు దమ్ముంటే నిరూపించండి

- పేదల పెన్నిధిపైనా పనికి రాని అభాండాలు
- కాంట్రాక్టుల కోసం కాదు పేదల కన్నీళ్లు తుడిచేందుకు వచ్చాడు
- వేవ్ లో గెలవలె ప్రజా ఆశీర్వాదంతో గెలిచాడు
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై ఆరోపణలపై పునరాలోచించాలి
- యువజన కాంగ్రెస్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 03, తరంగాలు :** గత పాలకుల అక్రమాలు చూసి విసిగి వేసారిన ప్రజలు రానున్న కాలంలో ప్రజా పాలనలో ప్రజలతో మమేకమయ్యే నేత కావాలని గత ఎన్నికల్లో ఎన్ని కుట్రలు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా కేఆర్ నాగరాజుకు నియోజక వర్గ ప్రజలు పట్టం కట్టారని యువజన కాంగ్రెస్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును నేరుగా ఏం చేయలేని కొందరు రాజకీయ పిరికి పందలు మీడియా ద్వారా చిల్లర ఆరోపణలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని యకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేకుండా గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలోనే ఉన్నప్పటికీ ప్రజలతో మరింత దగ్గరయ్యేందుకు ,వారికి సేవ చేసేందుకే ఎమ్మెల్యే నాగరాజు రాజకీయాల్లోకి వచ్చినట్లు యకాంతం తెలిపారు. ధనం,ధనం అని ప్రజలను మరిచి పాలించిన నేలన జనం జనం అనే నాయకుడు నిలబడి పాలన చేస్తుండడం తట్టుకోలేని కొందరు వ్యక్తులు కుట్రలు తమకు తెలుసునని వారికి కుట్రలకు తగిన గుణపాఠం సమయం వచ్చినపుడు ప్రజలే చెబుతారని అన్నారు. నిత్యం అక్రమాల వేదికగా నిలిచిన చోట అవినీతి పేరు లేకుండా చేస్తున్న ప్రజా పాలన ప్రత్యర్థుల భవిష్యత్తు ఆశలను తుదిపేస్తుండడం చూసి తట్టుకోలేక అవినీతి మరకలు అంటించాలని చూస్తే సహించేది లేదని యకాంతం హెచ్చరించారు.

### వేవ్ లో గెలవలె ప్రజా ఆశీర్వాదంతో గెలిచాడు

ప్రజా పాలనలో సామాన్య ప్రజలకు సంక్షేమాన్ని అందించడం ఓర్చుకోలేని కొందరు దుర్మార్గులు వేవ్ లో గెలిచాడని పనికి రాని ఆరోపణలు చేస్తూ ప్రజా తీరుకు అపహాస్యం చేస్తున్నారని యకాంతం మండిపడ్డారు. వేవ్ లో గెలిచినట్లు చెబుతున్న వ్యక్తులు ప్రజల వేవ్ లో గెలిచాడని ఒప్పుకుంటే మంచిదని ప్రజలే ఓటు వేయకుండా గెలవలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీరు గెలిస్తే గెలుపు వేరే వాళ్ళు గెలిస్తే వేవ్ అనడం మీ సంకుచిత మనసుకు సంకేతం అని యకాంతం అన్నారు. మీరు ఎన్ని కుట్రలు ఆరోపణలు చేసినా ప్రజాపాలనలో చేస్తున్న కార్యక్రమాలతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం,కేఆర్ నాగరాజు కలకాలం నిలిచిపోవడం పక్కా అని యకాంతం కొనియాడారు.

### కటిక బీదరికం,కంచు పళ్ళాలు కాదు కమిట్మెంట్ ఉన్నవారికే పదవులు లక్ష్యం

కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా వచ్చిన నాటి నుండి నియోజక వర్గంలో వచ్చిన పదవులు ,వాటికి కేటాయించిన వ్యక్తుల జీవితాలు తెలుసుకుంటే డబ్బుల ఆరోపణలు చేస్తున్న వ్యక్తులే తప్పు ఒప్పుకుంటారని యాకంతం దుయ్యబట్టారు. పార్టీని పట్టుకుని దశాబ్ద కాలంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా, పార్టీ మారాలని ఒత్తిళ్లు వచ్చినా పార్టీనే నమ్ముకుని ఉన్న వ్యక్తులకే పదవులు ఇచ్చి గౌరవించిన విషయాన్ని యకాంతం గుర్తు చేశారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వ్యక్తులను రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించేలా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చూపిస్తున్న శ్రద్ధ భవిష్యత్ తరాలకు, యువనేతలకు ఆశాజనకంగా మారిందని అన్నారు. ఆర్థికంగా ఉన్నవార లేని వార అని చూడకుండా పార్టీ భవిష్యత్తు పార్టీపై కమిట్మెంట్ ఉన్న నేతలను ఎంచుకొని కార్యకర్తల అభీష్టం మేరకే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నామినేటెడ్ ,పార్టీ పదవుల్లో అవకాశాలు ఇస్తున్నారని ఇప్పటికైనా ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో తెలుసుకుని నిజాలను ప్రజల ముందు ఉంచాలని ఇటీవల ఎమ్మెల్యేపై పనికి రాని ఆరోపణలు చేసిన ఓ మీడియా చానల్ కి యకాంతం సూచించారు.

# అద్దె భవనాల్లో ఎస్సీ హాస్టళ్లు ఇంకెన్నాళ్లు





- 'హాస్టళ్లు అద్దెకు.. విద్యార్థుల భవిష్యత్తు గాలికి! ఎస్సీ నిధులతో శాశ్వత భవనాలు ఎప్పుడు
- నగరం నడిబొడ్డున దళిత విద్యార్థులకు సొంత భవనాలు ఎప్పుడు
- ఎస్సీ అభివృద్ధి సంస్థ నిధులు ఎస్సీలకే.. భారీగా నిధులు విడుదల చేసి శాశ్వత హాస్టళ్లు నిర్మించాలి
- తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, జిల్లా తరంగాలు న్యూస్ అక్టోబర్ 3:** హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎస్సీ సంక్షేమ వసతి గృహాల సమస్యలకు ప్రభుత్వం ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టీ ఎస్ ఎస్ ఏ ) రాష్ట్ర అధ్యక్షులు కూరేళ్ల మహేశ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం డిమాండ్ చేశారు. ఉన్నత విద్య కోసం హైదరాబాద్‌కు వచ్చే దళిత విద్యార్థులకు సరిపడా ప్రభుత్వ వసతి సౌకర్యాలు లేకపోవడంతో అనేక మంది ప్రైవేట్ హాస్టళ్లను ఆశ్రయించాల్సి వస్తోందని వారు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలపై ఇది అదనపు భారంగా మారుతోందన్నారు.



### అద్దె భవనాలపై ఆధారపడటం ఇంకెన్నాళ్లు?

ఎస్సీ సంక్షేమ హాస్టళ్లను అద్దె భవనాల్లో కొనసాగించడం కాకుండా విద్యా సంస్థలకు చేరువగా, నగరం నడిబొడ్డున విద్యార్థులకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వమే శాశ్వత సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. డార్మిటరీలు, వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, అధ్యయన గదులు, కంప్యూటర్ సౌకర్యాలు తదితర ఆధునిక మౌలిక వసతులతో హాస్టళ్లను నిర్మించాలని కోరారు.

### ఎస్సీ అభివృద్ధి సంస్థ బడ్జెట్.. ఎస్సీలకే కేటాయించాలి

ఎస్సీ విద్యార్థుల సంక్షేమం కోసం ఉద్దేశించిన నిధులను అదే లక్ష్యానికి పూర్తిస్థాయిలో వినియోగించేలా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం, మరమ్మతులు, డైట్, నిర్వహణ తదితర అవసరాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసి, రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట శాశ్వత ప్రభుత్వ హాస్టళ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. హాస్టళ్లకు కేటాయించిన నిధులు, విడుదలైన మొత్తం, చేపట్టిన పనులు, ఖర్చులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై పారదర్శకత ఉండాలని అన్నారు. కాగితాలపై కేటాయింపులు కాదు.. విద్యార్థులకు సౌకర్యాలు కావాలిబడ్జెట్‌లో నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా అవి విద్యార్థులకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని నాయకులు అన్నారు. హాస్టళ్లలో భవనాలు, మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజనం, చదువుకునే వాతావరణం వంటి ప్రాథమిక సౌకర్యాలు సమకూర్చడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. "దళిత విద్యార్థులకు వసతి కల్పించడం దానం కాదు.. వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందించాల్సిన మౌలిక సౌకర్యం" అని స్పష్టం చేశారు.



### కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి

హైదరాబాద్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఎస్సీ విద్యార్థుల కోసం నగరం నడిబొడ్డున శాశ్వత ప్రభుత్వ హాస్టళ్లు ఎప్పుడు నిర్మిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలకు చెల్లిస్తున్న వ్యయాన్ని దీర్ఘకాలిక పరిష్కారంగా కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సొంత భవనాల నిర్మాణానికి మళ్లించాలని కోరారు. ఎస్సీ సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించి, అవసరమైన చోట్ల కొత్త భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

### స్పందించకుంటే విద్యార్థులతో ఉద్యమం

ఎస్సీ సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి కార్యాచరణ ప్రకటించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలను సమీకరించి దశలవారీ ఉద్యమానికి శ్రీకారం చుడతామని కూరేళ్ల మహేశ్, దామాల సత్యం హెచ్చరించారు. అవసరమైతే వేలాది మంది విద్యార్థులతో ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.

### "అద్దె భవనాల్లో హాస్టళ్లు ఇంకెన్నాళ్లు?

నగరం నడిబొడ్డున ఎస్సీ విద్యార్థులకు సొంతభవనాలు ఎప్పుడుఎస్సీ అభివృద్ధి సంస్థ నిధులు ఎస్సీలకే..వెంటనే నిధులు విడుదల చేసి శాశ్వత హాస్టళ్లు నిర్మించాలి" అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం, 04 అక్టోబర్ , 2026


## పట్టణంలో రోడ్డు భద్రతపై దృష్టి సారించాలని విజ్ఞప్తి



**మహబూబాబాద్‌జిల్లాఅక్టోబర్ 03ద(తరంగాలు ):** మహబూబాబాద్ పట్టణంలో రోడ్డు భద్రతపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రోటరీ క్లబ్ జనరల్ సెక్రెటరీ శంతన్ రామరాజు అన్నారు పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు.ముదుకొట్ల సెంటర్ ముత్యాలమ్మ సెంటర్ సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్ ఏరియా ఆసుపత్రి ఎస్పీ ఆఫీస్ రోడ్డు వంటి ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు రైల్వే అండర్ బ్రిడ్జి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తగిన సూచిక బోర్డులు భద్రతా చర్యలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు పట్టణంలో రోజూ వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో రోడ్డు భద్రతపై అందరూ దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు.

## బీజేపీ బలోపేతంపై వన్నాల వెంకటరమణ ప్రత్యేక దృష్టి

- దశరథ్‌తో భేటీ.. వరంగల్ పర్యటనకు ఆహ్వానం
- వరంగల్ కేంద్రంగా బీజేపీ బలోపేతానికి కృషి
- త్వరలో వరంగల్‌లో పర్యటిస్తా: రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శి దశరథ్
- పార్టీ బలోపేతం,సంస్థాగత విస్తరణపై దశరథ్‌తో చర్చించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ



**హైదరాబాద్, అక్టోబర్ 3, తరంగాలు ప్రతినిధి** : రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శి గా నూతనంగా నియామకమైన దశరథ్‌తో పార్టీ బలోపేతం,సంస్థాగత విస్తరణపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ చర్చించారు.హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శి దశరథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఇటీవల రాష్ట్ర సహ సంఘటన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దశరథ్‌కు డాక్టర్ వన్నాల వెంకటరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ ఇకపై వరంగల్ జిల్లా కేంద్రంగా పార్టీ కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో వరంగల్‌లో పర్యటించనున్నట్లు వెల్లడించారు. దీనికి స్పందించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ, దశరథ్‌కు హృదయపూర్వక ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు.



## సిరాజ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

భారత్-వెస్టిండీస్ మూడో వన్డేలో మహ్మద్ సిరాజ్‌కు తృటిలో ప్రమా దం తప్పింది. రనౌట్ కోసం గుర్నూర్ బ్రార్ విసిరిన బంతి సిరాజ్ తలకు బలంగా తగిలేలా దూసుకొచ్చింది. ఆ సమయంలో సిరాజ్ నేలపై పడుకుని ఉండగా.. బ్రార్ వికెట్లను లక్ష్యంగా చేసుకుని బంతిని విసిరాడు. అయితే అదృష్టవశాత్తూ బంతి సిరాజ్ తలకు కొద్దిగా పైనుంచి వెళ్లిపోయింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన సిరాజ్.. ఏం జరిగిందో అర్థం కాక అలాగే చూస్తుండిపోయాడు. ఈ ఘటనను చూసిన రోహిత్ శర్మ నవ్వు ఆపుకోలేకపోయాడు. దీంతో మైదానంలో కాసేపు సరదా వాతావరణం నెలకొంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ వెస్టిండీస్ ముందు 352 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఆరంభంలో కోహ్లీ, గిల్ నిరాశపర్చినా.. రోహిత్, గైక్వాడ్ మ్యాచ్‌ను గాడిలో పెట్టారు. తర్వాత వచ్చిన రాహుల్ తనదైన శైలిలో ఆడుతూ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. ఈ క్రమంలో సెంచరీ పూర్తి చేసుకొని 129 పరుగుల వద్ద తన కెరీర్ బెస్ట్ స్కోర్‌ను నమోదు చేసుకున్నాడు. ప్రస్తుతం బౌలింగ్ చేస్తున్న భారత్.. వెస్టిండీస్‌ను కట్టడి చేసేందుకు శ్రమిస్తోంది. అద్భుతమైన బాల్‌తో క్యాంప్‌బెల్‌ను సిరాజ్ ఔట్ చేసినప్పటికీ.. జంగూతో కలిసి హోప్ ఇన్నింగ్స్‌ను బలంగా నిర్మిస్తున్నాడు. 15 ఓవర్లు పూర్తయ్యే సమయానికి వెస్టిండీస్ ఒక వికెట్ నష్టానికి 106 పరుగులు చేసింది.

# గుంతలు తవ్వి వదిలేస్తారా





- అనుమతులిచ్చిన పంచాయతీ బాధ్యత ఏంటి
- ఎయిర్‌టెల్ ఫైబర్ గుంతలో పడి మరో వ్యక్తికి గాయాలు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం

**వర్ధన్నపేట ప్రతినిధి , అక్టోబర్ 03 (తరంగాలు):** వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఎయిర్‌టెల్ ఫైబర్ పనుల కోసం రహదారుల వెంట తవ్వి వదిలేసిన గుంతలు వరుస ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.తాజాగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నడేల కొమురయ్య కుమారుడు సుమన్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుంతలో పడి గాయాలయ్యాయి.ఇప్పటికే ఇదే ప్రాంతంలో గుంతల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫైబర్ పనుల కోసం గుంతలు తవ్విన తర్వాత వాటిని వెంటనే పూడ్చడం, లేదా పనులు పూర్తయ్యే వరకు బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, రాత్రివేళల్లో కనిపించే భద్రతా సూచికలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అవి లేకపోవడం ప్రమాదాలకు కారణమవుతోందని పేర్కొంటున్నారు.

**అనుమతులు ఇచ్చిన పంచాయతీకి బాధ్యత లేదా**

ఎయిర్‌టెల్ ఫైబర్ పనులకు అనుమతులు ఇచ్చిన గ్రామపంచాయతీ పాలకవర్గం పనుల తీరును పర్యవేక్షించాల్సిన బాధ్యత లేదా రహదారులను తవ్వి గుంతలు వదిలేసినా పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యం కాదా

**ప్రమాదాలు జరిగిన తర్వాతే అధికారులు స్పందించాలా.**

ప్రజల భద్రతకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకునే బాధ్యత ఎవరిది..?

అనుమతులు ఇవ్వడమే కాకుండా పనులు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు తీసుకున్నారా అనే అంశాలపై పంచాయతీ పాలకవర్గం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంతలను వెంటనే పూడ్చడంతో పాటు, ఫైబర్ పనులు పూర్తయ్యే వరకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రిజిస్ట్రేషన్ లేకుండా ఆసుపత్రులు నడుపొద్దు

- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- రోగులకు వైద్యులు, ఫీజులు, రిజిస్ట్రేషన్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 3 (తరంగాలు):** వరంగల్ జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్‌కు సంబంధించిన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ అమలు, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, పర్యవేక్షణకు సంబంధించిన నివేదికను కమిటీ సభ్యులకు సమర్పించారు. జిల్లాలోని వివిధ ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు కొత్త రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం సమర్పించిన దరఖాస్తులను కమిటీ పరిశీలించింది.నిబంధనలను పూర్తిగా పాటిస్తున్న క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు రిజిస్ట్రేషన్, రెన్యువల్ అనుమతులు మంజూరు చేయగా, ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనల్లో లోపాలున్న సంస్థలకు వాటిని సరిచేసుకునేందుకు అవసరమైన అవకాశం కల్పించాలని కమిటీ నిర్ణయించింది.

**రిజిస్ట్రేషన్ లేకుంటే నోటీసులు**

డీఎంహెచ్‌వో డాక్టర్ బి. రాజా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ తప్పనిసరిగా తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లకు నోటీసులు జారీ చేయడంతో పాటు చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆసుపత్రులు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో అందించే వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది వివరాలు, రిజిస్ట్రేషన్ వివరాలు తదితర సమాచారాన్ని రోగులకు స్పష్టంగా కనిపించే విధంగా రిసెప్షన్ కౌంటర్‌తో పాటు ప్రాంగణంలోని ప్రముఖ ప్రదేశాల్లో ప్రదర్శించాలని సూచించారు.

**నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు**

ప్రభుత్వం, చట్టం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగానే వైద్య సేవలు, ల్యాబొరేటరీ, డయాగ్నస్టిక్ సేవలకు సంబంధించిన ఫీజులు వసూలు చేయాలని అధికారులు స్పష్టం చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే సంస్థలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు రిజిస్ట్రేషన్, రెన్యువల్‌తో పాటు ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రికార్డుల నిర్వహణ తదితర అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్, డీసీపీ కవిత, డీఎంహెచ్‌వో డాక్టర్ బి. రాజా రెడ్డి, ఐఎంఏ నుంచి డాక్టర్ వెంకటస్వామి, డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజమౌళి, జిల్లా మరియు జీడబ్ల్యూఎంసీ ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో టీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం



- పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటానికి కార్యాచరణ
- నియోజకవర్గ ఇంచార్జ్ సంతోష్ కుమార్ యాదవ్

**హుజురాబాద్, అక్టోబర్ 03 (తరంగాలు ప్రతినిధి ):** తెలంగాణ రక్షణ సేన పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గ ఇంచార్జ్ సంతోష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలోని రెడ్డి కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజల మధ్య ఉండి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల సహకారంతో సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన ముఖ్య నాయకులు బుర్ర నటరాజ్, పట్టణ అధ్యక్షులు కోరపల్లి సురేష్, వేముల మాధవి, రొంటల రాజ్‌కుమార్, బింగి కార్తీక్, జంపాల రితేష్, కోర్నె ధర్మారెడ్డి, బండ అశోక్, జి. కిరణ్, అంబాలా హరీష్, నీలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి





- గ్రామశాఖ అధ్యక్షులదే కీలక పాత్ర: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- పర్వతగిరి మండలంలోని 33 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులకు ఘన సన్మానం

**హన్మకొండ ప్రతినిధి , అక్టోబర్ 3 (తరంగాలు):** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో గ్రామశాఖ అధ్యక్షుల పాత్ర కీలకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. పర్వతగిరి మండలంలోని 33 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులను శనివారం హన్మకొండ సుబేదారిలోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.గ్రామశాఖ అధ్యక్షులు పార్టీకి వెన్నెముకలాంటి వారని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు.అనంతరం గ్రామశాఖ అధ్యక్షులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నాయకత్వంలో మరింత ఉత్సాహంతో పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, కల్లెడ పాక్స్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, చౌటపల్లి పాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మెట్టపల్లి వెంకటేశ్వర రావు, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, 33 గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గౌడ జాతి అభ్యున్నతే లక్ష్యంగా సేవా పయనం సాగాలి

- తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

**హనుమకొండ ప్రతినిధి , అక్టోబర్ 03 (తరంగాలు):** తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలను హనుమకొండలోని ఓబీసీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 54వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వివిధ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు ఆయనను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గౌడ జాతి గర్వించేలా, సమాజానికి స్ఫూర్తిగా నిలిచేలా యాదగిరి గౌడ్ సేవా పయనం నిరంతరం కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు. సమాజ శ్రేయస్సే సంకల్పంగా, ఎంతోమంది గౌడ బిడ్డలకు ధైర్యాన్ని నింపుతూ, ఆపదలో ఉన్న వారి కన్నీటిని తన కన్నీటిగా భావిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ఓబీసీ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వేణు మాధవ్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి చక్రపాణి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అనగంటి శ్రీకాంత్, ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజీ డైరెక్టర్లు తీగల రాజ్ కుమార్ గౌడ్, శ్రీరాం రెడ్డి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బండారి జనార్దన్ గౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, వివిధ గౌడ సంఘాల ప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని బొనగాని యాదగిరి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# హెల్త్ కమిటీలో మరోసారి కడియం కావ్య

- హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో మరోసారి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు చోటు
- వైద్యురాలిగా,ఎంపీగా ప్రజారోగ్య అంశాలపై మరింత కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 3,తరంగాలు : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, డాక్టర్ కడియం కావ్యకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (2026--27)లో సభ్యురాలిగా మరోసారి అవకాశం లభించింది. 2026 సెప్టెంబర్ 26 నుంచి ఈ కమిటీలో ఎంపీ డా.కడియం కావ్య సభ్యురాలిగా నామినేట్ అయినట్లు రాజ్యసభ సెక్రటేరియట్ అధికారికంగా తెలియజేసింది.ఈ మేరకు రాజ్యసభ సెక్రటేరియట్ డైరెక్టర్ (హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) భూపేంద్ర భాస్కర్ అక్టోబర్ 3న ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు అధికారిక లేఖ పంపారు.

ఇప్పటికే ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలను డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రస్తావించారు. ముఖ్యంగా పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందుపై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని 2026 మార్చి 27న లోక్‌సభలో ప్రత్యేక ప్రస్తావన ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పారాక్వాట్ వినియోగం వల్ల కలుగుతున్న ఆరోగ్య ప్రమాదాలను ప్రస్తావిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు చేశారు. ఈ మేరకు కేంద్రం ప్రభుత్వం గడ్డి మందును పూర్తిగా నిషేధించింది.అదేవిధంగా క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, కృత్రిమ మేధస్సు (ఏఐ ) ఆధారిత వైద్య విధానాలను ప్రోత్సహించడం వంటి అంశాలపై కూడా డాక్టర్ కడియం కావ్య ప్రత్యేకంగా దృష్టి సారించారు.క్యాన్సర్ చికిత్స కంటే ముందుగా క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో కూడా నాణ్యమైన క్యాన్సర్ స్క్రీనింగ్ అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యంగా మహిళలు, గ్రామీణ ప్రజలు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సులభంగా స్క్రీనింగ్ అందేలా జాతీయ స్థాయిలో మరింత బలమైన వ్యవస్థ అవసరమని ఎంపీ కోరుతున్నారు.

### క్యాన్సర్ స్క్రీనింగ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలి

హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలో తనకు అవకాశం కల్పించినందుకు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. “వైద్యురాలిగా తనకుఎంతో దగ్గరైన ప్రజారోగ్య రంగంలో పార్లమెంటరీ స్థాయిలో మరింత బాధ్యతగా పనిచేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేలా దేశవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక సాంకేతికత, ఏఐ ఆధారిత స్క్రీనింగ్ మరియు డయాగ్నస్టిక్ విధానాలను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా అత్యాధునిక వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను” అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.ప్రజారోగ్యం, వ్యాధుల నివారణ, క్యాన్సర్ స్క్రీనింగ్, ఆధునిక వైద్య సాంకేతికత, వైద్య సేవల అందుబాటు, ఆరోగ్య మౌలిక వసతుల బలోపేతం వంటి అంశాలను కమిటీ ద్వారా జాతీయ స్థాయిలో మరింత బలంగా ప్రస్తావించేందుకు కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరఫున పార్లమెంట్‌లో ఆరోగ్య హక్కు కోసం మరింత బలంగా తన గళం వినిపిస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# ప్రణవి పసిడి చరిత్ర

యువ గోల్ఫర్, మైసూర్ అమ్మాయి ప్రణవి శరత్ ఉర్స్ భారత్‌కు అనూహ్య పతకం అందించింది. ఆసియా గేమ్స్ గోల్ఫ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచిన దేశ తొలి మహిళా గోల్ఫర్‌గా చరిత్రకెక్కింది. 23 ఏండ్ల ప్రణవి మహిళల టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌తోనూ మెరిసింది. శనివారం ముగిసిన వ్యక్తిగత విభాగం ఫైనల్లో ఆమె అగ్రస్థానం అందుకుంది. నాలుగు రోజుల ఆట ముగిసేసరికి 15-అండర్ 265 స్కోరుతో టాప్ ప్లేస్‌తో గోల్డ్ అందుకుంది.

2002లో పురుషుల విభాగంలో శివ్ కపూర్ స్వర్ణం నెగ్గిన తర్వాత ఆసియాడ్ వ్యక్తిగత గోల్ఫ్‌లో భారత్ పసిడి పతకం దక్కడం ఇదే తొలిసారి. అనంతరం మహిళల జట్టుకు ప్రణవి రజతం అందించింది. ప్రణవి, అదితి అశోక్, దీక్షా దాగర్‌తో కూడిన భారత్ 546 పాయింట్ల ఓవరాల్ స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. ఆసియాడ్ చరిత్రలో భారత మహిళల గోల్ఫ్ జట్టుకు ఇది అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం.

## కుంకుమ్ కేక

రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణం
ఒలింపిక్ బెర్తు సొంతం

నగోయా: ఆర్చరీ పోటీల ఆఖరి రోజూ భారత్ పసిడి మోత మోగించింది. 17 ఏండ్ల యువ సంచలనం కుంకుమ్ మొహెూద్ ఆసియాడ్ చరిత్రలో మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచిన భారత తొలి ఆర్చర్‌గా రికార్డు నెలకొల్పింది. ఉత్కంఠగా సాగి షూటాఫ్‌కు దారితీసిన ఫైనల్లో ఈ మహారాష్ట్ర టీనేజర్ 6-5తో దక్షిణ కొరియా టాప్ ఆర్చర్ ఒహ్ యెజిన్‌పై అద్భుత విజయం సాధించి 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ బెర్తు కూడా దక్కించుకుంది. స్వర్ణ పతక పోరుకు చేరే క్రమంలో కుంకుమ్ వరల్డ్ బెస్ట్ ఆర్చర్లను మట్టికరిపించింది. క్వార్టర్ ఫైనల్లో 6-4తో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ కంగ్ చేయాంగ్ (దక్షిణ కొరియా)ను, సెమీఫైనల్లో 6-2తో మాజీ ప్రపంచ నంబర్ వన్ జు యింగ్ యీ (చైనా)ను చిత్తు చేసింది.ఈ ఆసియాడ్‌లో కుంకుమ్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం. మహిళల టీమ్ ఈవెంట్‌లో గోల్డ్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రజతం గెలిచింది. మరో పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత ఆటగాడు నీరజ్ చౌహాన్ కాంస్యం గెలిచాడు. కాంస్య పతక పోరులో 6-4తో ఏపీ కుర్రాడు, టాప్ సీడ్ బొమ్మదేవర ధీరజ్‌కు షాకిచ్చాడు. ఆసియాడ్ ఆర్చరీని భారత్ 5 స్వర్ణాలు సహా 9 పతకాలతో అగ్రస్థానంతో ముగించింది.